

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


Voice of the leader

నర్సరావుపేటలో టీడిపి ముస్లిం నేత షేక్ ఇబ్రహీం హత్య అత్యంత కిరాతక చర్య. పల్నాడులో శాంతి భద్రతల దుస్థితికి ఇది నిదర్శనం.



వాతావరణం
32° 24°- 32°
గాలిలో తేమ 86%
పొడిగానే ఉంటుంది
శుక్ర 34° శని 31° ఆది 30°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# చేసి చూపించాం

## బడుగులకు భాగస్వామ్యంపై చంద్రబాబు

రాజ్యాధికారంలో బడుగు వర్గాలకు భాగస్వామ్యం కల్పించింది తెలుగుదేశం పార్టీయే. రెండు తెలుగు రాష్ట్రాలు సమగ్రంగా అభివృద్ధి చెంది దేశంలో మొదటి రెండు స్థానాలలో నిలపాలన్నదే టీడిపి లక్ష్యం. అని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తెలంగాణలోని ఖమ్మంలో బుధవారం రాత్రి జరిగిన శంఖారావం సభలో చంద్రబాబు ప్రసంగించారు. దీర్ఘకాలం తర్వాతా తెలంగాణలో జరిగిన టీడిపి సభకు అద్భుత స్పందన లభించింది. చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ టీడిపి హయాంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఎస్సారెస్పీ, దేవాదుల, ఎసెల్బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం పార్టీయేనని వివరించారు. టీడిపి హయాంలో రైతాంగానికి, సాగునీటి ప్రాజెక్ట్‌లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. గోదావరి ఎత్తిపోతల పథకం ఏర్పాటు, కరకట్ట నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. విభజన జరిగి 8ఏళ్ళైనా ఆ హామీలు కొన్ని అమలు కావలసి వుందన్నారు. గిరిజన విశ్వవిద్యాలయంతో పాటు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. తెలంగాణలో వున్న ఇనుము, బొగ్గు వంటి ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకంటే నిరుద్యోగం రూపుమాపవచ్చన్నారు. 1985లోనే ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. ఇప్పుడది దేశమంతా ఆచరించే పరిస్థితి వుంది. మూడు దశాబ్దాలకు ముందే ఎన్టీఆర్ దూరదృష్టితో ఆలోచించారని చెప్పారు. తాను రూపొందించిన విజన్ 2020 సాకారం అయిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా ఏపీకి విజన్ 2029 రూపొందించినట్టు చంద్రబాబు వివరించారు. ధనిక, పేదల మధ్య అసమానతలు తొలగిపోయే విధంగా రాజకీయ పార్టీలు ప్రణాళికలు రుపొందించుకోవాలని సూచించారు.

> రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయాయి. వాటిని మళ్లీ కలుపుతామని కొంతమంది మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. రెండు రాష్ట్రాలు సమాంతరంగా అభివృద్ధి చెందాలి. దేశంలో మొదటి రెండు స్థానాలలో నిలవాలి.
> -చంద్రబాబునాయుడు

LISTEN WATCH

అభిప్రాయం

ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న విధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా?



| లేదు | అవును | చెప్పలేం |
|---|---|---|
| 92% | 4% | 4% |

రేపటి ప్రశ్న : తెలంగాణాలోనూ టీడిపి పుంజుకుంటుందని భావిస్తున్నారా?

చైతన్య దీపిక




## కాపు రిజర్వేషన్ చట్టబద్ధమే : కేంద్రం

టీడిపి ప్రభుత్వ హయాంలో కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చేసిన చట్టంపై కేంద్రప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆ నిర్ణయం చట్టబద్ధమైన దేనని కేంద్రం స్పష్టం చేసింది. 103వ రాజ్యాంగ సవరణ చట్టం 2019 ప్రకారం రాష్ట్రప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గరిష్టంగా పదిశాతం రిజర్వేషన్ కల్పించే విధంగా వెసులుబాటు కల్పించింది. 2021లో చేసిన 105వ సవరణ ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సొంత జాబితాలు తయారు చేసుకోవచ్చని కేంద్రం తెలిపింది. కాపులకు రిజర్వేషన్ కల్పనలో కేంద్రం పాత్రలేదని సామాజిక న్యాయశాఖ స్పష్టం చేసింది. ఏ కులానికైనా ఓబీసీ రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్రప్రభుత్వ అనుమతి అవసరం లేదని పేర్కొంది.

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE


రాష్ట్రీయం పేజీ 7



రుషికొండపై మేమే కమిటీ వేస్తాం: హైకోర్టు వెల్లడి

ప్రజావాణి పేజీ 9



బైనార్టీలను ఊచకోత కోస్తున్న వైసీపీ: అచ్చెన్నాయుడు

ప్రత్యేకం పేజీ 14



మాచర్ల ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ

ప్రత్యేకం పేజీ 15,16,17



చంద్రబాబు తెలంగాణ పర్యటన విశేషాలు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



భవిష్యత్‌లో ఇంకెన్నడూ ఇలాంటి చెత్త సీఎంను చూడబోం. మూడున్నరేళ్లనుంచి రాష్ట్రానికి శని పట్టింది. నవరత్నాలను తలదన్నేలా చంద్రబాబు పథకాలు అమలు చేస్తారు.

– బొబ్బిలి చిరంజీవులు, మాజీ ఎమ్మెల్యే

దుర్మార్గ పాలన

విజ్ఞప్తి

## వైసిపి అరాచకాలపై స్పందించండి

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం సంతబొమ్మాళి పంచాయతీ, రెయ్యిపేటలో మండల టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిడిపి నాయకులు జీరు భీమారావు, పుక్కళ్ల శ్రీనివాసరావు, కర్రి విష్ణు, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

డిమాండ్

## మంత్రి అమర్‌నాథ్ అనకాపల్లికి ఏం చేశాడో చెప్పాలి!

పరిశ్రమల మంత్రిగా గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గానికి ఏం చేశారో ప్రజలకు చెప్పాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. బీసీలకు 10శాతం రిజర్వేషన్లు తగ్గించిన ఘనత వైసిపిదేనన్నారు. అలాగే పరిశ్రమలు వెనక్కు వెళ్లిపోతున్న ఘనత కూడా వారిదేనని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఆయన కోరారు.

తెలుసుకోండి

## అరాచక పాలనపై ఇంటింటికి ప్రచారం

విజయనగరం జిల్లా, కురుపాంలోని గరుగుబిల్లి మండల కేంద్రంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. కురుపాం టిడిపి ఇన్‌ఛార్జ్ జగదేశ్వరి పాల్గొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, నిత్యాసర వస్తువులు ధరలు, కరెంటు బిల్లులు, ఆర్టీసీ చార్జీల పెరుగుదలపై ఇంటింటికి వెళ్లి జగదీశ్వరి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

–వచ్చే ఎన్నికల్లో బొబ్బిలి రాజులను గెలిపించాలి

–ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ బుద్దా వెంకన్న

ఈనెల 22, 23, 24 తేదీల్లో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ఆయన పర్యటన విజయవంతం చేయాలని టిడిపి సీనియర్ నేత, ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చార్జ్ బుద్ధ వెంకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి సుజయ్ నాయన, బొబ్బిలి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయనలతో కలిసి బొబ్బిలి కోటలో చంద్రబాబు నాయుడు పర్యటన వివరాలను వెంకన్న వెల్లడించారు. 23వ తేదీ బొబ్బిలిలో రోడ్ షో, బహిరంగ సభ ఉంటుందని, 24న రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని, బొబ్బిలి అన్న క్యాంటీన్‌ను కూడా సందర్శిస్తారని ఆయన తెలియజేశారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికిలో భాగంగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పర్యటిస్తున్నారని, ప్రజల్లో అపూర్వ స్పందన వస్తోందని వెంకన్న తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ చంద్రబాబు పర్యటన విజయవంతంగా సాగుతోందని, వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు. బొబ్బిలి రాజుల నిస్వార్థ సేవలను గుర్తించి, వచ్చే ఎన్నికల్లో వారిని గెలిపించాలని కోరారు.

# సంక్షేమం పేరు చెప్పి వైసిపి ప్రజలను దోచుకుంటోంది

శృంగవరపుకోట నియోజకవర్గం, కృష్ణాపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. సంక్షేమం పేరు చెప్పి వైసిపి ప్రజలను దోచుకుంటోందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ధ్వజమెత్తారు. పార్టీ మండల అధ్యక్షుడు జి. ఎస్.నాయుడు కూడా పాల్గొన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశారని లలితకుమారి అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ ధరల మోతతో సామాన్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు.

విజ్ఞప్తి

## రైతాంగాన్ని ఆదుకోవాలి

అకాల వర్షాలు కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వ ఆదుకోవడంలో విఫలమైందని లలిత కుమారి విమర్శించారు. ప్రజలు, రైతుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు అర్థం చేసుకుని వారి ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారు: శిరీష

పలాస నియోజకవర్గం, వజ్రపుకొత్తూరు మండలం బైపల్లి పంచాయతీలో టిడిపి నేతలు ఇదేం ఖర్మం మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పాల్గొన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అఖండమైన మెజార్టీతో గెలిపించి, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని ఆమె కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను లిఖితపూర్వకంగా నమోదు చేశారు. మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, అరసవల్లి ఉమామహేశ్వరరావు, బుల్లోజు శశిభూషణరావు, మూరడ దుర్యోధన, నెయ్యిల సూర్యనారాయణ, ఆకుల పాపారావు, రాపాక శాంతమూర్తి, సింగు పల్లి బాలకృష్ణ, దాసరి జేజే రావు, తెప్పల పాపారావు, చాణక్య, శివ, నీలకంఠం పుక్కళ చాణక్య కోనేరు వల్లభరావు, మడ్డు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



LISTEN

తెలుగుదేశం పార్టీ అధినేత ఈ నెల 22, 23, 24 తేదీలలో ఉత్తరాంధ్ర పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై బుధవారం విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో చర్చిస్తున్న నాయకులు.



వైసిపి నిరంకుశ పాలనలో రాష్ట్రంలో వేలాది మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ధరల నియంత్రణ లేదు. విద్యా ఉద్యోగాలు లేవు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులు, అరెస్టులు.

-మద్దిపాటి వెంకటరాజు, గోపాలపురం టీడీపీ ఇన్‌చార్జి

## సంక్షిప్తం

కష్టాలు

### ఏ రాష్ట్రంలో లేని పన్నుల భారం ఆంధ్రలోనే

ఏ రాష్ట్రంలో లేని పన్నుల భారం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాయని కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో 22వ డివిజన్‌లో పర్యటించారు. కొండ బాబు మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఆర్థిక భారంతో సతమత మవుతున్నారని, పనులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పండగలు జరుపుకునేందుకు రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి కానుకలు ఇచ్చామని తెలిపారు.

పేదల కోసం

### అందరి ఆకలి తీర్చడమే తెలుగుదేశం లక్ష్యం

అందరి ఆకలి తీర్చడమే తెలుగుదేశం లక్ష్యం అని తాడేపల్లిగూడెం నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జ్ వలవల మల్లి కార్జునరావు (బాజ్జి) అన్నారు. స్థానిక అన్న క్యాంటీన్ వద్ద ఉచిత ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. బాజ్జి మాట్లాడుతూ ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో నాడు ఎన్టీఆర్ కిలో రెండు రూపాయ లకే బియ్యాన్ని అందించగా, గత ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్ ద్వారా రూ.5కే భోజనం ఏర్పాటు చేశారన్నారు.

అర్థం లేదు

### శవాలపై కూడా పన్ను విధించనున్న వైసిపి ప్రభుత్వం

చెత్త మీద పన్ను విధించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శవాల మీద కూడా పన్ను విధించడానికి సిద్ధమైందని ఇదేం కర్మ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బడేటి చంటి ధ్వజమెత్తారు. 9వ డివిజన్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిం చారు. శ్మశానంలో సౌకర్యాలు కల్పించకపోగా సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ షెడ్డు కూల్చడం దారుణమన్నారు.

# దళిత సంక్షేమం, అభివృద్ధిని నిర్వీర్యం చేసిన వైసిపి: జ్యోతుల నెహ్రూ

-దళిత సమరభేరికి స్పందన

-జగ్గంపేట నుంచి బైక్ ర్యాలీ

దళితుల సమరభేరీ ర్యాలీకి జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల తెలుగుదేశం పార్టీ దళిత నేతలు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ర్యాలీని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జెండా ఊపి ప్రారంభించారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసిపి పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని, హత్యలు, అత్యాచారాలు చేసిన వారికి పెద్దపీట వేస్తుందని అన్నారు. దళితులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దళిత సంక్షేమం, అభివృద్ధిని నిర్వీర్యం చేసిందన్నారు.



LISTEN

ర్యాలీలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్, గునిపే భరత్, గుడాల రాంబాబు, ఆకుమర్తి గణేష్, సాంబతుల చంద్రశేఖర్, మెర్ల చిట్టిబాబు, పురం హరీష్, పెదపాటి సుధాకర్, దారా ఏసురత్నం, పిట్ట అరుణ్ తదితరులు

# గోవిందపురంలో వైసిపికి ఎదురు దెబ్బ: టిడిపిలోకి100 మంది చేరిక

జగ్గంపేట మండలం గోవిందపురంలో వైసిపికి ఎదురు దెబ్బ తగిలింది. మాజీ సర్పంచ్ కొల్లు బాబురావు, మాజీ ఉపసర్పంచ్ కొల్లు రామకృష్ణ ఆధ్వర్యంలో వందమంది వైసిపికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. కొల్లు రామకృష్ణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపి కోసం అహర్నిశలు పనిచేస్తే మాకు లభించిన బహుమానం మా ఇద్దరి తమ్ముళ్లకు ఉద్యోగాలు పోయి అవమానాలు ఎదుర్కోవడమేనన్నారు.

శాంతి ఎక్కడ

### రాజారెడ్డి రాజ్యాంగం!

తణుకు మండలం మండపాకలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మాన్ని నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగ అమల వుతున్నదని అన్నారు. ఇందుకు ఉదాహరణే మాచర్ల సంఘటన.

ప్రశ్నించాలి

### పేట్రేగి పోతున్న మద్యం మాఫియా: ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట రూరల్ మండలం పి. వేమవరం గ్రామంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. చినరాజప్ప మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని, ప్రతి పేదవాడు ఇబ్బంది పడుతున్నాడని మండిపడ్డారు. ఇసుక, మద్యం మాఫియా పేట్రేగిపోతోందని విమర్శించారు. ప్రజలకు ఇబ్బందులు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని ఇందుకు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పాటుపడాలని తెలిపారు.



LISTEN

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి బ్రహ్మణి జన్మదిన సందర్భంగా బుధవారం కాకినాడలో దుస్తులు పంపిణీ చేస్తున్న మండపాక సుబ్బు

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ పాలనలో మైనారిటీలకు అన్యాయం జరిగింది. ముస్లింలంటే ముఖ్యమంత్రికి చిన్నచూపు. కనీస సానుభూతి కూడా చూపరు. పల్నాడులో ఇబ్రహీం హత్య వైసిపి పనే.

- జలీల్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే



# 1,100వ రోజుకు రాజధాని ఉద్యమం: అటు హస్తినలో, ఇటు అమరావతిలో

**వేవేల వందనాలు**

రాజధాని అమరావతి రైతుల ఉద్యమం బుధవారం 1,100వ రోజుకు చేరుకుంది. 'బిల్డ్ అమరావతి సేవ్ అమరావతి' అనే నినాదాలతో మూడేళ్లుగా ఉద్యమం చేపట్టిన రైతులు నానాటికీ ఉక్కు పిడికిలి బిగిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు మహా పాదయాత్రతో రాష్ట్రవ్యాప్తంగా చైతన్యం సృష్టించిన రైతులు తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో తమ స్వరాన్ని వినిపిస్తున్నారు. మూకుమ్మడిగా రైల్లో హస్తినకు చేరిన రైతులు దేశవ్యాప్తంగా తమ వాణిని వినిపించాలని భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి వినతిపత్రాలు అందజేస్తున్నారు. మరోవైపు రాజధాని అమరావతిలోనూ నిరాటంకంగా ఉద్యమాలు కొనసాగుతున్నాయి. 29 గ్రామాలకు చెందిన రైతులు కుటుంబ సమేతంగా దీక్షల్లో కూర్చుంటున్నారు. జై అమరావతి నినాదాలతో హోరెత్తిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండగా, అమరావతికి జై కొట్టిన సీఎం జగన్ అధికారం చేపట్టాక మూడు రాజధానుల పాట పాడటంపై రైతులు మండిపడుతున్నారు. అమ్మలాంటి అమరావతిని కాపాడుకోవడానికి ఎంతదూరమైనా వెళ్తామన్న రైతులు ప్రస్తుతం ఢిల్లీ వేదికగా ముందడుగు వేస్తున్నారు.

**ఆగని నినాదాలు**

## అమరావతిలో ఉద్యమం ఉధృతం

రాజధాని అమరావతిలోని అన్ని గ్రామాల్లోనూ బుధవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతికి పాల్పడుతున్న మంత్రులు అమరావతిపై విమర్శలు చేయటం సిగ్గుచేటన్నారు.



LISTEN

రజక అభ్యుదయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పొదిగింటి గంగాధర్‌రావు జ్ఞాపకార్థం ఆ సంఘం ఆధ్వర్యంలో ఉచిత ఇస్త్రీ పెట్టెల పంపిణీ, పేదలకు అన్నదానం జరిగాయి. బొండా ఉమా పాల్గొన్నారు.




LISTEN

మంగళగిరి తెలుగు మహిళల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు జరిగాయి. తెలుగు మహిళలు కేకు కట్ చేసి అందరికీ పంచారు.

**ఆర్తుల సేవ**

## 145 రోజులుగా నిరాటంకంగా అన్న ప్రసాదం

టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో నడుస్తున్న అన్న క్యాంటీన్ 145వ రోజుకు చేరుకుంది. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రుల సిబ్బంది, అభాగ్యులు వచ్చి ఆకలి తీర్చుకుంటున్నారు. మాజీ కౌన్సిలర్ కటికల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 663 మందికి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, సీఎస్ఐ టౌన్ చర్చి పాస్టర్ దోసపాటి రాజు, ఐపీసీ చర్చ్ పాస్టర్ ఎల్.ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. నెట్టెం రఘురాం, శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అన్ని కులాల, మతాలకు అతీతమైనది టీడీపీ అన్నారు. క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి ఫాదర్‌లు రాజు, ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. టీడీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**ప్రసాదం**

### మంగళగిరి అన్న క్యాంటీన్‌కు విశేష స్పందన

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు విశేష స్పందన లభిస్తోంది. వరుసగా 195వ రోజు కూడా ఆర్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. కొండబోలు సాంబశివరావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయన మనవడు కొండబోలు నవీన్ (ఆస్ట్రేలియా) సహకారంతో బుధవారం పేదలకు అన్నం పెట్టారు.

**పోరాటం**

### నరసరావుపేటలో టీడీపీ నాయకుల నిరసన

మైనారిటీ నాయకుడు ఇబ్రహీం మృతదేహంతో టీడీపీ నాయకులు నిరసనకు దిగారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నరసరావుపేట ఇన్‌చార్జి చదలవాడ అరవింద బాబు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇబ్రహీం మృతికి కారణమైన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని, హంతకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

**ప్రచారం**

### జగ్గయ్యపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా బుధవారం జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని, జగన్ అవినీతి పాలనను అంతమొందించాలని ఆయన కోరారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ పాలనలో అన్ని వర్గాలతో పాటు వ్యాపారస్తులకూ తీరని అన్యాయం జరిగింది. పన్నులు పెరిగాయని వ్యాపారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

– పనబాక లక్ష్మి, కేంద్ర మాజీ మంత్రి

## గమనించండి

ఇదేం పాలన

### అవకాశాలు దొరక్క అభివృద్ధి జాడలేక ప్రజల ఇబ్బందులు

ప్రకాశం జిల్లా, కందుకూరులోని మోపాడులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం ఎలా అధోగతి పాలైందో గమనించాలన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు, చార్జీలు, పన్నులు పెరగ్గా, మరోవైపు ఉపాధి అవకాశాలు దొరక్క, అభివృద్ధి జాడలేక ప్రజలు బాధపడుతున్నారన్నారు.

ఏం చేయాలి?

### గుదిబండగా మారిన వైసిపి ప్రభుత్వం పాలన

ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం వెల్లుపల్లి గ్రామంలో గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి పాలన పేదలకు గుదిబండగా మారిందని టిడిపి నాయకులు ఎద్దేవా చేశారు.

విజ్ఞప్తి

### రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి

కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని 12వ వార్డులో టిడిపి నేతలు ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడును మళ్లీ సీఎంను చేయాలని విజ్ఞప్తి చేశారు.



LISTEN

గూడూరు రూరల్ మండలం, పాలిచెర్ల-రాజు పాలెం పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న గూడూరు ఇన్‌చార్జ్ సునీల్

# జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి దాడులు, అఘాయిత్యాలే: పాశిం సునీల్

అధ్వాన్న పాలన

జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా, గూడూరు రూరల్ మండలం పాలిచెర్ల - రాజుపాలెం పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పర్యటించారు. అధికారం చేపట్టినప్పటి నుంచి వైసిపి ప్రభుత్వ అరాచక పాలన గురించి ప్రజలకు వివరించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలని అడిగి తెలుసుకుని వాటిని నమోదు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల తరుపున చేస్తున్న పోరాటానికి మద్ధతుగా ౦91- 92612 92612 నంబరుకి మిస్డ్ కాల్ ఇవ్వాలని, వారి ద్వారా మిస్డ్ కాల్ ఇప్పించారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, దళితులపై దాడులు, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి పై అక్రమ కేసులు పెట్టడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. చేసిందల్లా నిత్యావసరాలు, కరెంట్, ఆర్టీసి, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, పన్నులు పెంపు, నాసిరకం మద్యం అమ్మకాలు మాత్రమేనన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొండూరు వెంకటేశ్వర్లు రాజు, మాజీ సర్పంచ్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లు రాజు, యూనిట్ ఇంచార్జ్ ముమ్మడి అమరేంద్ర, నాయకులు బిల్లు చెంచురామయ్య, గుండాల లీలావతి, మట్టం శ్రావణి రెడ్డి, చిల్లకూరు శ్రీనివాసులు, జడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏం చేస్తున్నట్టు

### రాష్ట్రంలో కానరాని అభివృద్ధి

రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదని, ఉన్న పరిశ్రమలు వెనక్కు వెళ్లిపోతున్నాయని, యువత నిరుద్యోగులుగా మారుతున్నారని సునీల్ ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి, చంద్రబాబును సీఎం చేయాలని కోరారు.



LISTEN

మార్కాపురం పట్టణంలోని 33వ వార్డులో టిడిపి నేతలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం 33వ వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నేతలపై మేకపాటి కక్షసాధింపు చర్యలు

ఉదయగిరి నియోజకవర్గంలో అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తూ, ప్రశ్నించిన టిడిపి శ్రేణుల పై ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు అన్నారు. కలిగిరిలోని టిడిపి కార్యాలయం నుంచి కలిగిరిమ్మ సెంటర్ వరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టిడిపి శ్రేణులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆహార, వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతింటే రైతులను మేకపాటి పరామర్శించ వలసింది పోయి కాంట్రాక్టర్ల దగ్గర డబ్బు వసూలు చేశాడన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపికి ఓటమి భయం పట్టుకుంది. నేను పార్టీ మారుతున్నానంటూ కావాలనే విష ప్రచారం చేస్తున్నారు. నాపై బురద చల్లే వారికి త్వరలోనే బుద్ధి చెబుతాను.

- పల్లె రఘునాథరెడ్డి, మాజీ మంత్రి



సంక్షిప్తంగా

నిరసన

## తిరుపతిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

టిడిపి తిరుపతి ఇన్‌చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతిలోని 12వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' జరిగింది. టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి కృష్ణ యాదవ్, యూనిట్ ఇన్‌చార్జి నాగరాజు యాదవ్, టిడిపి నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వట్టికుంట చినబాబు మహేష్ యాదవ్, డివిజన్ నాయకులు నటరాజ్, కృష్ణారెడ్డి, సుబ్బు పాల్గొన్నారు.

వేదన

## తుఫాను బాధిత రైతులను ఆదుకోండి

అకాల వర్షానికి నష్టపోయిన కడప జిల్లా ఖాజీపేట మండలంలోని పత్తి, వరి రైతులను వెంటనే ఆదుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తప్పిరెడ్డి లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలోని బృందం బుధవారం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించింది. అకాల వర్షం కారణంగా ఖాజీపేట, సుంకేసుల, నందిపాడు గ్రామాలకు చెందిన వరి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

ఆందోళన

## వైసిపి పాలకులను ఇంటికి సాగనంపాలి

అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని టిడిపి సీనియర్ నాయకుడు వాకిటి మాదేష్ అన్నారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం పుసులూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును గెలిపించుకుంటేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో తిరిగి వైసిపి పాలనపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.




LISTEN

మాచర్లలో టిడిపి కార్యకర్తలపై వైసిపి గూండాల దాడి, వాహనాలు, ఇళ్ల దహనంపై చర్యలు తీసుకోవాలంటూ కర్నూలు డీఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న టిడిపి నేత సోమిశెట్టి వెంకటేశ్వర్లు

తిరుగుబాటు

## వైసిపీలో ఉండటం నాకే అసహ్యంగా ఉంది: రవీంద్రారెడ్డి

తన రాజకీయ ప్రస్థానంలో జగన్ వంటి అవినీతి సీఎంను ఇంతవరకు చూడలేదని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. వైసిపిలో ఉన్నానంటే తనకే అసహ్యం వేస్తోందని ఆయన పేర్కొన్నారు. కడపలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి, మద్యం అన్నీ అవినీతిమయం అయ్యాయని ఆక్షేపించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి ప్రజలే తమ ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రాన్ని చంద్రబాబే కాపాడగలరని డీఎల్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు.

# ఇబ్రహీంను హత్య చేసింది వైసిపి రౌడీమూకలే: హుస్సేన్ సాబ్

*మసీదు స్థలంలో పోరాడుతున్నందుకే హత్య నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్*

పల్నాడు జిల్లా నరసరావుపేటలో టిడిపి కార్యకర్త షేక్ ఇబ్రహీంను వైసిపి నాయకులు హత్య చేయడం దారుణమని, మసీదు స్థలంలో కక్షగట్టి ఆయన్ను నడిరోడ్డుపై కిరాతకంగా నరికిచంపారని, ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యేనని టిడిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హుస్సేన్ సాబ్ అన్నారు. మసీదు ఆస్తుల సంరక్షణపై టిడిపి నేత షేక్ ఇబ్రహీం కొన్ని రోజులుగా పోరాడుతున్నారన్నారు. ఇబ్రహీం బతికున్నంత కాలం మసీదు ఆస్తులు తమకు స్వాధీనం కావనే వైసిపి రౌడీమూకలు ఆయన్ను కావాలనే హత్య చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పనిచేస్తుందో లేదో తెలియడం లేదని, శాంతిభద్రతలు క్రమంగా క్షీణిస్తున్నాయని మండిపడ్డారు. మాచర్లలో టిడిపి కార్యాలయంపై, నాయకులపై దాడులు చేసినా చర్యలు శూన్యమన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలపై దాడులను అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు హాజీ బడేసాబ్, ప్రధాన కార్యదర్శి తురెగల్ నబీర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

మండిపాటు

## హంతకులను అరెస్టు చేయాలి

ఇబ్రహీంను హత్య చేసిన వారిని అరెస్టు చేసి వారికి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని హుస్సేన్ కోరారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, గాయపడిన హయత్ అలీకి ప్రభుత్వం తరపున వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా మదనపల్లెలో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నేత దొమ్మాలపాటి రమేష్ తదితరులు

చైతన్యరథం

# రాష్ట్రీయం

https://www.telugudesam.org/

వైసిపి మూకలదాడిలో గాయపడిన మరో కార్యకర్త అలీ పరిస్థితి విషమంగా ఉంది. ఇవి ముమ్మాటికీ వైసిపి సర్కారు స్పాన్సర్డ్ మర్డర్లే. ఇబ్రహీం సాబ్‌ని చంపేశారు. సిఎంగారూ, మీ ధనదాహం, రక్తదాహం తీరదా? - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





మైనార్టీలను అంతమొందించేందుకే జగన్ సిఎం అయినట్టుంది. మసీదు ఆస్తుల సంరక్షణ కోసం పోరాడుతున్న టిడిపి నేత షేక్ ఇబ్రహీంను కిరాతకంగా హత్య చేయడం జగన్ సైతాన్ పాలనకి పరాకాష్ట

ధ్వజం

## 'ఇదేం ఖర్మ'కు విశేష స్పందన

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్థానిక 33వ వార్డు నందు టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్యవిభాగం కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ నియోజకవర్గ సమన్వయకర్త కందుల రామిరెడ్డి ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు.



ఆదేశం

## రుషికొండపై మేమే కమిటీ వేస్తాం: హైకోర్టు వెల్లడి

రుషికొండపై క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించేందుకు తామే కమిటీ నియమిస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. టిడిపి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, మరొకరు దాఖలు చేసిన పిటీషన్‌పై న్యాయస్థానం విచారణ జరిపింది. కమిటీపై ఉన్న అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని పిటీషనర్లను ఆదేశించింది. కేంద్రం నియమించిన కమిటీలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సభ్యులుగా చేర్చడంపై పిటీషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనితో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కమిటీలో సభ్యులుగా ఎలా నియమిస్తారని కేంద్రాన్ని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి విచారణను 23తేదికి వాయిదా వేసింది.

గవర్నర్‌కు ఫిర్యాదు

## జూలకంటిని హతమార్చడానికే మాచర్ల మారణకాండ

ముందస్తు ప్రణాళికతోనే వైసిపి మూకల దాడులు
గుండాలకు పోలీసుల అండదండలు

మాచర్ల ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం టిడిపి బృందం విలేకరులతో మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై వైసిపి గూండాలు, వారి అనుచరుల దాడి ఎలా జరిగిందో వివరించారు. వాహనాలు, ఇళ్ళు దహనం చేశారని, మాచర్ల టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిని హతమార్చడమే లక్ష్యంగా ఈ దమనకాండ సాగిందని చెప్పారు. గవర్నర్‌కు కూడా ఈ విషయాలను వివరించి మాచర్లలో ప్రజాస్వామ్యానికి పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరామన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో శాంతిభద్రతల రోజురోజుకు క్షీణిస్తున్నాయని. దీనిపై గతంలో ఉన్నతాధికారులకు పలుమార్లు విజ్ఞాపనలు సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఫిర్యాదు చేశామన్నారు. సంఘటనలు పరిశీలిస్తే కొందరు పోలీసు అధికారులు అధికార వైసిపి గూండాలకు వత్తాసుపలుకుతూ, ప్రజాస్వామ్యానికి తూట్లుపొడుస్తున్నట్లు స్పష్టమవుతోంది వారన్నారు. జూలకంటి బ్రహ్మానంద రెడ్డిపై తప్పుడు కేసు పెట్టేందుకు పోలీసులు ముందస్తు ప్రణాళికతో 16వ తేదీ శుక్రవారం ఉదయం గుండ్లపాడు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారని అన్నారు. ఆతర్వాత అదే రోజు సాయంత్రం పట్టణంలోని 13, 14వ వార్డులలో అధికార వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అధికార వైఎస్సార్సీపీ గూండాలు హఠాత్తుగా మారణాయుధాలతో టీడీపీ మద్దతుదారులపై దాడి చేశారన్నారు. అ సమయంలో పోలీసులు అక్కడికి చేరుకుని జూలకంటి పోలీస్ స్టేషన్‌కు తరలించారని. ఆ తర్వాత టిడిపి నాయకులు, కార్యకర్తలపై వైసిపి గూండాలు విచక్షణారహితంగా దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. ముందస్తు కుట్రలో భాగంగానే జూలకంటిని మాచర్ల నుంచి బలవంతంగా గుంటూరు పంపించారని అన్నారు.

ఆగ్రహం

## జగన్ పాలన అంతా అవినీతిమయం

జగన్ పాలనంతా అవినీతిమయంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఈరన్న మండిపడ్డారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం చందకచర్ల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిరసన కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కె. ఈరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపితోనే సామాన్య ప్రజలకు న్యాయం

ప్రజలలో తిరుగుబాటు మొదలైంది. ఒక్క ఛాన్స్‌తో మోసపోయామని తిరిగి టిడిపిలో చేరుతున్నారు. విజయనగరం మండలం పినవేమలి గ్రామంలో వైసిపి నాయకులు స్థానిక ఎంపీటీసీ వేచలపు శ్రీనివాస్ రావు సూచనలతో మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు, నియోజకవర్గం ఇన్చార్జి అదితి గజపతిరాజు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. బుధవారం మాజీ సర్పంచ్ సుంకరి చిన్నతో కలిపి సుమారు 100 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వైసిపికి ఒక్క చాన్స్ పేరుతో మోసపోయామని, టిడిపితోనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.



నారా బ్రహ్మణి జన్మదినం సందర్భంగా టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి దివ్యాంగునికి తినిపిస్తున్న తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1887



శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి. బ్రిటిష్ పాలనాకాలంలో గొప్ప గణిత శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు.

వసంతాల తెలుగుదేశం


చైతన్యరథం

గురువారం, 22 డిసెంబర్ 2022


1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1994 ఎన్నికల సందర్భంగా ఒక బహిరంగా సభలో ప్రసంగిస్తున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థపకుడు ఎన్‌టిఆర్

## పార్టీ సేవల కోసమే వలంటీర్లు

వైసిపి ఏది చేసినా ఆ పని వెనుక ఏదో కుట్ర ఉంటుంది. అలాంటిదే గ్రామ సచివాలయ వ్యవస్థ. పాలనను ప్రజలకు దగ్గర చేయడానికి ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు ఎన్నో సాకులు చెప్పింది. వ్యవస్థలోని కార్యదర్శుల విషయం అలా ఉంచితే వలంటీర్లను మాత్రం పార్టీ పనులకు వాడుకునేందుకు నియమించారు. తన పార్టీ కార్యకర్తలను, సానుభూతిపరులను నియమించుకుంది. ఈ వ్యవస్థను ప్రభుత్వం ఎంతగా దుర్వినియోగం చేస్తున్నదో. పార్టీ ప్రయోజనాలకు ఎలా వాడుకుంటుందో తర్వాత గాని తెలియ లేదు. కోవిడ్ సమయంలో ఆరోగ్యాల గురించి వాకబు చేయటానికి ఇంటింటికి తిరిగిన వలంటీర్లు కులాలు. మతాలు. ఏ పార్టీ వారన్న విషయాలను రహస్యంగా సేకరించారు. తర్వాత కూడా ప్రజాసేవ కోసమే వాళ్ళు ఉన్నట్టు భ్రమలు కల్పించి ప్రజల సానుభూతిని పొందటానికి జగన్ సర్కార్ ప్రయత్నించింది. రాను రాను వ్యవస్థ దుర్వినియోగం పరాకాష్టకు చేరింది. అధికార పార్టీ ఓటు బ్యాంకుని పెంచుకోవడానికి వారిని పూర్తిగా వాడుకోవడం ప్రారంభించింది. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు వేయకపోతే సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతాయని వారి చేత ఓటర్లను బెదిరించే స్థాయికి వైసిపి సర్కార్ దిగ జారింది. స్లోపాయిజన్ మాదిరిగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. గతంలో స్థానికసంస్థల ఎన్నికల్లో వలంటీర్ల సేవలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్న విషయం బహిరంగ రహస్యం. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలలోనూ వలంటీర్లను పార్టీ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నారు.

## నిధులు కేంద్రానివి రంగులు వైసిపివి

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆయుష్మాన్ భారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, వాటి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. వాటికి జగన్ సర్కార్ వైయస్సార్ అర్బన్ క్లినికల్స్ గా నామకరణం చేసింది. నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్న భవనాలకు వైసిపి రంగులు పులుముతున్నారు. దీనిపై కూడా మొట్టికాయలు వేయించుకుంటే గాని జగన్ కు నిద్ర పట్టదేమో? ఇంతకు ముందు ప్రభుత్వ భవనాలకు, పంచాయతీ కార్యాలయాలకు వైసిపి రంగుల వేయడాన్ని న్యాయస్థానాలు తప్పుపట్టిన విషయం తెలిసిందే ఆ సమయంలో ప్రజాధనం పెద్ద ఎత్తున దుర్వినియోగమైంది. కోర్టు ఆదేశించిన ప్రభుత్వం లక్ష్య పెట్టకుండా అదే తరహాలో రంగుల సరదా తీర్చుకుంటుండటం విశేషం.

## ఏపీ భారీగా రెవెన్యూ లోటు: పరిమితికి మించి రుణాలు




శ్రీనివాస ప్రసాద్

ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ లోటు భారీగా పెరిగింది. లోటు ఆందోళనకర స్థాయికి చేరుకుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రెవెన్యూ లోటు రూ.53,441 కోట్లు వున్నట్టు నమోదయింది. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుణపరిమితి రూ.48వేల కోట్లుగా వుంటే మొదటి ఏడు నెలలకాలంలోనే అది రూ.53 కోట్లు దాటిపోయింది. ఇతర వ్యయాల కోసం రూ.53,441 కోట్ల రుణం తీసుకున్నట్టు రికార్డయింది.



అంతేమొత్తాన్ని ద్రవ్యలోటుగా పేర్కొన్నారు. గత మూడున్నరేళ్లగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రుణభారం పెరుగుతోంది. ఈ విషయాన్ని పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఏడునెలలుగా ఆర్థిక పరిస్థితి ఆందోళనకర స్థాయిలో వున్నట్టు అవగతమవుతోంది. దీనిపై అకౌంటెంట్ జనరల్ కార్యాలయం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై నివేదిక విడుదల చేసింది. రాష్ట్ర ఆర్థిక శాఖ అందించిన వివరాల ఆధారంగా నివేదిక రూపొందించినట్టు పేర్కొన్నారు. అయితే ఆ నివేదికలో రాష్ట్ర ఆదాయ, వ్యయాలు సమానంగా చూపించటం గమనార్హం.

ఈ ఏడాది అక్టోబరు వరకు రాష్ట్ర ఆదాయ, వ్యయాలు రెండూ రూ.1,37,368 కోట్ల రూపాయలుగానే వున్నాయి. ఆదాయంలో పన్నుల రూపేణా రూ.60,814 కోట్లు, పన్నేతర ఆదాయంగా రూ.2,287 కోట్లు వున్నట్టు ఆ నివేదికలో పేర్కొన్నారు. దీంతో పాటు కేంద్రం నుంచి రూ.20,809 కోట్లు వచ్చినట్టు ప్రస్తావించారు. మొత్తం రూ.1,37,368 కోట్ల వ్యయంలో రూ.1,29,981 కోట్లు రెవెన్యూ వ్యయంగా ఆ నివేదికలో వెల్లడించారు. పెట్టుబడి వ్యయాన్ని రూ. 5,876 కోట్లుగా చూపించారు.

WATCH

LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో నిర్వహించాలి. సీమలో జాకీ పరిశ్రమ ఎందుకు వెళ్లిపోయిందో ప్రజలకు తెలియాలి.

- పరిటాల సునీత, మాజీ మంత్రి

ఏమన్నారంటే



## మైనార్టీలను ఊచకోత కోస్తున్న వైసిపి: అచ్చెన్నాయుడు

వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. నరసరావుపేటలో టీడీపీ సీనియర్ కార్యకర్త ఇబ్రహీంను వైసిపి గూండాలు హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాచర్లలో మెన్నటి విధ్వంసం మరువక ముందే పల్నాడులో మరో ముస్లిం కార్యకర్తను పొట్టన పెట్టుకున్నారన్నారు. దాడికి పాల్పడ్డ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరుడుపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముగ్గురు ఉన్మాదులు పల్నాడును వల్లకాడు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు తన్ని తరిమే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.



## జగన్ బర్త్‌డే గిఫ్ట్ సాక్షికి ఆదాయ వెల్లువ: యనమల

ప్రజా సంక్షేమమే తన ఊపిరంటూ నిరంతరం అబద్ధాలు వల్లిస్తున్న సిఎం జగన్ తన పుట్టినరోజు పేరిట తన పత్రిక సాక్షిగా కోట్లాది రూపాయలు మూటగట్టుకున్నారని మాజీ మంత్రి యనమల ధ్వజమెత్తారు. ప్రకటనల జారీకి సంబంధించి సుప్రీం ఆదేశానుసారం జారీ అయిన విధానాలను యథేచ్ఛగా ఉల్లంఘించి అక్రమ సంపాదనకు పాల్పడ్డారు. కేవలం ఈరోజునే తన పత్రిక, టీవీల ద్వారా రూ.50 కోట్లకు పైగా సంపాదించుకున్నారన్నారు. ప్రజలకు మేలు కూర్చే సమాచారాన్ని అందించడానికి జారీ చేయవలసిన ప్రభుత్వ ప్రకటనలను తన వ్యక్తిగత ఇమేజీ పెంచుకోవడానికి దుర్వినియోగం చేసుకుంటున్నారని మండిపడ్డారు.



## మైనార్టీలంటే జగన్‌కు చిన్నచూపు: జలీల్‌ఖాన్

మైనార్టీలంటే జగన్ చిన్నచూపుగా ఉందని మాజీ మంత్రి జలీల్‌ఖాన్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో మైనార్టీల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నరసరావుపేటలో షేక్ ఇబ్రహీంను వైసీపీ మూకలు కిరాతకంగా చంపితే సీఎం కనీసం సానుభూతి కూడా తెలపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ల కోసం మైనార్టీలను వాడుకున్నారని మండిపడ్డారు. షరీఫ్‌ను నిండుసభలో మంత్రులు దూషిస్తే జగన్ నోరెత్తలేదన్నారు. ప్రజలు ఏడుస్తుంటే పుట్టినరోజులు జరుపుకునే వ్యక్తి, రాష్ట్ర నాయకుడా అని ప్రశ్నించారు. మైనార్టీలకు మంచి చేసింది చంద్రబాబే అని అన్నారు.



## కంసమామ జగన్ బైజూస్ బర్త్‌డే స్కాం: పట్టాభి

ట్యాబ్‌ల పేరుతో రాష్ట్రంలో భారీ కుంభకోణం జరిగిందని టీడీపీ సీనియర్ నేత పట్టాభి అన్నారు. జగన్ జగన్ బర్త్ డే స్కామ్ జరిగిందని విమర్శించారు. జగన్ విద్యార్థుల పాలిట కంసమామ అయ్యారని వ్యాఖ్యానించారు. ఓ 420 కంపెనీతో మరో 420 చేతులు కలిపారని ధ్వజమెత్తారు. బైజూస్ కంపెనీపై ఎన్‌సిపిసిఆర్‌కు ఫిర్యాదులు వెళ్లాయన్నారు. విద్యార్థులకు ఫోన్లు చేసి బైజూస్ వేధిస్తున్నట్లు ఎన్‌సిపిసిఆర్ తెలిపిందని పట్టాభి స్పష్టం చేశారు. గతంలో ఉచిత ల్యాప్‌టాప్ ఇస్తామని చెప్పిన మీరు ల్యాప్‌టాప్‌తో ఏమ్యాయని ప్రశ్నించారు. ట్యాబ్‌లో పేరుతో జరిగిన మోసానికి మీడియా ముందుకొచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇదేం ఖర్మ



LISTEN

విశాఖలోని కేజీహెచ్‌కు నిత్యం పెద్ద సంఖ్యలో రోగులు వస్తుంటారు. ఇక్కడ ఓపీ టోకెన్ తీసుకోవాలంటే పెద్ద ప్రయాసే.




LISTEN

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, జీవన విధానాలపై సూచనలు అందిస్తున్న న్యూట్రిఫుల్ యాప్‌ను వాట్సప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# కొబ్బరితోటల్లో ఉప్పు నిప్పు

## ఆత్మహత్యలే దిక్కంటున్న కోనసీమ రైతులు




కోనసీమ అంటేనే భూతల స్వర్గం. ప్రకృతి రమణీయతకు పట్టిన అద్దం.. కోనసీమ అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది ఆకు పచ్చ రంగు పులుముకున్న ప్రకృతి సోయగం. ఎత్తైన కొబ్బరి తోటలు..., కోనసీమలోని పచ్చటి కొబ్బరితోటల్లో ఉప్పునీరు నిప్పు రాజేస్తోంది. దాదాపు పది గ్రామాల్లోని వేలాది ఎకరాల్లో కొబ్బరిచెట్లు నిట్టనిలువునా మోడువారిపోతున్నాయి. ఒక్కటో రెండో కాదు మొత్తం 25000 కొబ్బరి చెట్లు ఉన్నఫళంగా ఎండిపోవడంతో కొబ్బరి రైతులు ఇక తమకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ లబోదిబోమంటున్నారు. కొబ్బరితోటలతో నిత్యం కళకళలాడే కోనసీమ మోడుబారిపోయింది. మలికిపురం మండలంలోని శంకర్ గుప్తం డ్రైన్ అనుకుని ఇరువైపుల ఉన్న 10 గ్రామాల కొబ్బరి తోటలకు డ్రైన్ ద్వారా వెళ్ళే ఉప్పు నీరు పెను ముప్పులా మారింది. సముద్రం ఆటు పోటులకు సముద్రపు నీరు పొంగి కొబ్బరి తోటలను ముంచెత్తుతోంది. దీంతో సుమారు 2500 ఎకరాల్లోని కొబ్బరి చెట్లు ఆకులు రాలిపోయి, మోడుల్లా తయారయ్యాయి. పది గ్రామాల సర్పంచులు తమ గోడు వినండంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మొరపెట్టుకుంటున్నారు. పది గ్రామాల రైతులు, సర్పంచులు కొబ్బరితోటల్లోనే నిరసనకు దిగారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

## సాంకేతికం

'నోట్స్' పేరుతో ఇన్‌స్టాగ్రామ్ సరికొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఈ ఫీచర్‌తో చెప్పదలుచుకున్న విషయాన్ని నోట్స్‌రూపంలో పోస్ట్ చేయొచ్చు. కేవలం 60 అక్షరాల లిమిట్‌లో విషయాన్ని చెప్పాలి.

# 4జి నుండి 5జికి మారడానికి ప్లాన్ చేస్తున్నారా? అయితే జాగ్రత్త




దేశంలోకి 5జి టెక్నాలజీ వచ్చేసింది. అయితే టెక్నాలజీ ఎంత పెరిగితో అన్ని మోసాలు జరుగుతున్నాయి. టెలికాం ప్రొవైడర్లు 5జి టెక్నాలజీని తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నందున మొదటిదశ ప్రారంభానికి అనేక నగరాలను గుర్తించడంతో స్కామర్లు కూడా బయటపడ్డారు. ఈ స్కామర్‌లు భారతదేశంలోని ప్రసిద్ధ టెలికాం కంపెనీల కస్టమర్ కేర్ నుండి ప్రతినిధిగా వ్యవహరిస్తారు. మీ 5జి సిమ్‌ను 5జికి అప్‌గ్రేడ్ చేయడంలో మీకు సహాయపడే విధంగా మీ డేటాకు ప్రాప్యతను పొందేందుకు ప్రయత్నిస్తారు. ఈ స్కామర్‌లు ఫిషింగ్ పద్ధతిని ఉపయోగిస్తున్నారు. బ్యాంక్ పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు మొదలైన వ్యక్తిగత డేటా వివరాలను అడుగుతారు. ముంబై పోలీసులు కూడా ఇటీవల ఒక ట్వీట్‌ను జారీ చేశారు. ప్రజలు స్కామర్ల బారిన పడకుండా అప్రమత్తం చేశారు. టెక్నాలజీలో అప్‌గ్రేడేషన్ వల్ల స్కామర్లు వేచి ఉన్నారని, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అలర్ట్ ట్వీట్ చేస్తూ హెచ్చరిస్తున్నారు. స్కామర్లు ప్రజలను 4జి నుంచి 5జికి కనెక్ట్ చేసేందుకు వివరాలను అడుగుతూ మోసగిస్తున్నట్లు గుర్తించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

### సలహాలు



## 5జికి అప్‌గ్రేడ్ అవ్వమని మెసేజ్ వచ్చిందా?

ఫాస్టెస్ట్ 5జి నెట్‌వర్క్ దేశంలోకి అందుబాటులోకి రావడంతో సైబర్ నేరగాళ్లు దీన్ని ఆసరా చేసుకుని రెచ్చిపోతున్నారు. 4జి నుంచి 5జి అప్‌గ్రేడ్ పేరుతో లింకులు క్రియేట్‌చేసి కస్టమర్ల నుండి భారీస్థాయిలో డబ్బును కొల్లగొడుతున్నారు. స్మార్ట్‌ఫోన్‌ను 5జికి వెంటనే అప్‌గ్రేడ్ చేసుకోవాలంటూ ఈ హ్యాకర్లు పలువురికి ఫోన్లు చేస్తూ ఓటీపీ చెప్పాలని కోరుతున్నారు. వీరంతా యూపీఐ, బ్యాంకు యాప్‌లకు అనుసంధానం అయిన మొబైల్ నంబర్ల ద్వారా ఖాతాల్లోకి చొరబడే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టెక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. 4జి నుంచి 5జికి అప్‌గ్రేడ్ అవ్వాలని వచ్చే ఏ మెసేజ్‌ను నమ్మొద్దు చెబుతున్నారు.

## గాడ్జెట్స్




**అమెజాన్‌లో ఈ 43** ఇంచుల 4K రెజల్యూషన్ డిస్‌ప్లే టీవీ ధర రూ.28,999గా ఉంది. ఆండ్రాయిడ్ టీవీ ఆపరేటింగ్ సిస్టమ్, డాల్బీ ఆడియోకు సపోర్ట్ చేసే 24వాట్ల స్పీకర్లను ఈ వన్‌ప్లస్ 43వై1ఎస్ టీవీ కలిగి ఉంది.



**ఫేస్‌బుక్ పేరెంట్** కంపెనీ మెటా అదిరిపోయే స్పెసిఫికేషన్లతో ప్రీమియమ్ వర్చువల్ రియాలిటీ హెడ్‌సెట్‌ను లాంచ్ చేసింది. మెటా క్వేస్ట్ ప్రో పేరుతో ఈ వీఆర్ హెడ్‌సెట్‌ను మెటా కనెక్ట్ విడుదల చేసింది. మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ఈ హెడ్‌సెట్‌ను ఆవిష్కరించారు.

**లెనోవో ల్యాప్‌ట్యాప్** 15.6 ఇంచుల డిస్‌ప్లేతో లభిస్తుంది. ఈ ల్యాప్‌ట్యాప్ 11వ తరానికి చెందినది. ఇది 8 జీబీ ర్యామ్, 256 జీబీ ఎస్‌ఎస్‌డీ మెమెరీతో అందుబాటులోకి వస్తుంది. ఈ ల్యాప్‌ట్యాప్ ప్రస్తుతం 41 శాతం తగ్గింపుతో లభిస్తుంది.



**కాలంతో పాటే** ఈ ఎయిర్ పోడ్స్ కూడా అప్‌గ్రేడ్ అవుతూ వచ్చాయి. మెల్లగా ప్రపంచంలో అత్యంత పేరెన్నికగన్న ఇయర్ ఫోన్స్‌గా ఎయిర్‌పోడ్స్ నిలిచాయి. యాపిల్ ఎయిర్ పోడ్స్ అనంతరం ఈ తరహా టెక్నాలజీతో ఎన్నో ఎయిర్ బడ్స్ వచ్చాయి. కానీ యాపిల్ ఎప్పటికీ యాపిలే. తాజాగా ఎయిర్ పోడ్స్ ప్రో పేరిట సరికొత్త ఇయర్ బడ్స్‌ను యాపిల్ అందుబాటులోకి తీసుకువచ్చింది.





**లావా బ్లేజ్ 5జి** ధర రూ. 10,999 అయితే లాంచింగ్ ఆఫర్ కింద రూ. 9,999కి కొనుగోలు చేసే అవకాశం అందిస్తుంది. గ్లాస్ బ్లూ, గ్లాస్ గ్రీన్ కలర్స్‌లో అందించారు.



**పాపులర్ మొబైల్** బ్రాండ్ మోటోరోలా నుంచి తక్కువ ధరలో మరో 4జీ స్మార్ట్‌ఫోన్ రానుంది. ఈ విషయాన్ని మోటోరోలా వెల్లడించింది. గతంలో గ్లోబల్ మార్కెట్‌లో లాంచ్ చేసిన ఈ మొబైల్‌ను ఇప్పుడు భారత్‌కు తీసుకొస్తోంది. రెండు కలర్ ఆప్షన్‌లలో అందుబాటులోకి రానుంది. మీడియాటెక్ హీలియో ప్రాసెసర్, 5000mAh బ్యాటరీతో వస్తుంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# జాతీయం



దేశంలోకి చైనా అడుగుపెట్టిన రీతిలో తాము కూడా కర్ణాటక లోకి ప్రవేశిస్తాం. ఈ అంశంపై ఎవరి అనుమతి అవసరం లేదు. శాంతియుతంగా ఆలోచిస్తే అగ్గి రేపుతున్నారు.

-సంజయ్ రౌత్, శివసేన నేత





## కరోనా నిబంధనలు పాటించండి లేదా జోడో యాత్రను ఆపండి

కరోనా వైరస్ వ్యాప్తిపై ముగ్గురు బీజేపీ ఎంపిలు లేవనెత్తిన ఆందోళనలను ఉటంకిస్తూ, కోవిడ్ ప్రోటోకాల్స్‌కు కట్టుబడి ఉండకపోతే భారత్ జోడో యాత్రను సస్పెండ్ చేసే అంశాన్ని పరిశీలించాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా కోరారు. రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు ఎంపీలు పీపీ చౌదరి, నిహాల్ చంద్, దేవ్‌జీ పటేల్ ఆందోళనలను ఫ్లాగ్ చేశారని మంత్రి తన లేఖలో ఉటంకించారు. రాహుల్ గాంధీ, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్‌లకు ఎంపీల లేఖను మంత్రి జతచేశారు. మార్చ్ సమయంలో ఖచ్చితంగా పాటించాలని, టీకాలు వేసిన వారు మాత్రమే పాల్గొనడానికి అనుమతిస్తారని ఆయన స్పష్టం చేశారు. రాజస్థాన్ నుంచి యాత్ర బుధవారం హర్యానాలోకి ప్రవేశించింది. మార్చ్‌లో పాల్గొనే ముందు, తరువాత పాల్గొనేవారు ఒంటరిగా ఉండేలా చూడాలని ఎంపీలు కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. రాజస్థాన్‌లోని ముగ్గురు ఎంపీలు చేసిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని సత్వర చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ, గెహ్లోట్‌లను మంత్రి కోరారు. ముగ్గురు ఎంపీలు సంతకం చేసిన లేఖను ప్రస్తావిస్తూ, ప్రజారోగ్యానికి సంబంధించిన ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని కోవిడ్ ప్రోటోకాల్స్‌కు కట్టుబడి ఉండేలా చూడలేకపోతే జాతీయ ప్రయోజనాల దృష్ట్యా యాత్రను నిలిపివేయాలని కోరినట్లు మాండవియా సూచించారు. జోడో యాత్రలో పాల్గొన్న చాలామందిలో కోవిడ్ పాజిటివ్ లక్షణాలు కనిపించాయని పేర్కొన్నారు.

ఆరోపణ

### గుజరాత్ ఆప్ చీఫ్ గోపాల్ ఇటాలియా అరెస్టు

గుజరాత్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధ్యక్షుడు గోపాల్ ఇటాలియా మతపరమైన మనోభావాలను దెబ్బతీశారనే ఆరోపణ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడుదలయ్యారు. భావ్‌నగర్ జిల్లాలోని ఉమరాల పోలీస్ స్టేషన్‌లో సెప్టెంబర్ 4న కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్‌పి రవీంద్ర పటేల్ తెలిపారు.




రక్షణకు

### హంటర్ కిల్లర్ డ్రోన్‌ల కొనుగోలుకు భారత్ యోచన

హంటర్ కిల్లర్ యుఏవీలుగా వర్గీకరించిన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌లను కొనుగోలు చేయడానికి భారతదేశం యునైటెడ్ స్టేట్స్‌తో బిలియన్ డాలర్ల ఒప్పందంపై సంతకం చేస్తుందని భావిస్తున్నారు. ఖచ్చితమైన దాడులకు హెల్‌ఫైర్ క్షిపణులు ఉపయోగించడం వల్ల అవి ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైనవిగా భావన.



అప్రమత్తం

### యూపీ 'వర్సిటీ గార్డులపై కేసు

అలహాబాద్ యూనివర్శిటీకి చెందిన 43 మంది సెక్యూరిటీ గార్డులపై అలహాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ముగ్గురు విద్యార్థులపై హత్యాయత్నం చేశారనే అభియోగంపై కేసు నమోదైంది. మాజీ విద్యార్థి, కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శిపై దౌర్జన్యాన్ని ఎదుర్కొన్న సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గార్డులపై కేసు నమోదు చేశారు.

అప్రమత్తం

### పంజాబ్ సరిహద్దులో పాక్ డ్రోన్‌ను కూల్చివేసిన బిఎస్ఎఫ్



పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు నుంచి భారత్‌లోకి ప్రవేశించిన పాకిస్థాన్ డ్రోన్‌ను బిఎస్ఎఫ్ బలగాలు అడ్డుకోవడంతో అది అవతలి వైపు పడిపోయిందని సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి 7:20 గంటలకు సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సైనికులు డ్రోన్‌ను కూల్చివేశారని, దానిని పాకిస్థాన్ రేంజర్లు తీసుకెళ్లారని ఆయన చెప్పారు. అమృత్‌సర్‌లోని దవోకే సరిహద్దు పోస్టు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.2021తో పోలిస్తే భారత భూభాగంలోకి పాకిస్థాని డ్రోన్‌ల చొరబాటు పెరిగింది. సరిహద్దు వెంబడి ఈ సంవత్సరం దాదాపు 230 డ్రోన్‌లు కనిపించాయి. 2021లో ఆ సంఖ్య 104గా ఉంది.

మూఢనమ్మకం

### అస్వస్థతకు గురైన విద్యార్థులకు తాంత్రికుని చికిత్స

ఉత్తరప్రదేశ్‌లోని మహోబాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం భోజనం చేసి 15 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. బాలికలను ఆసుపత్రిలో చేర్చడానికి బదులుగా, పాఠశాల అధికారులు వారికి నయం చేయడానికి 'తాంత్రిక్' (మంత్రగాడు)ని పిలిచారు. తరువాత, పోలీసులు 'తాంత్రిక్'ని క్యాంపస్ నుంచి బయటకు పంపించి, విద్యార్థులను చికిత్స కోసం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి పంపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రపంచం

ఉక్రెయిన్‌లో యుద్ధం చాలాకాలం కొనసాగవచ్చు. భవిష్యత్తులో శాంతి చర్చలు జరిగే అవకాశం లేదు. యుద్ధ ఖైదీల మార్పిడిపైన ప్రస్తుత దృష్టి పెట్టాము. బహుశా 2023లో యుద్ధం ముగుస్తుందని ఆశిద్దాం. - గుటెరస్, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి





విద్యతో తమ భవిష్యత్తు గురించి ఎన్నో కలలు కన్నామని ఆఫ్ఘన్ విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దేశంలోకి తిరిగి చీకటి రోజులు విస్తరిస్తున్నాయి అంటున్నారు.

## బాలికల విద్యకు తాలిబన్ల తాళం తగిన ఫలితం ఖాయం: అమెరికా

ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ పాలకులు దేశవ్యాప్తంగా మహిళలకు విశ్వవిద్యాలయ విద్యను నిషేధిస్తుననట్లు ప్రకటించారు. ఎందుకంటే కఠినమైన ఇస్లామిస్టులు మహిళల విద్య, స్వేచ్ఛపై హక్కును అణిచివేయడం కొనసాగిస్తున్నారు. యూనివర్శిటీల నుంచి మహిళలను నిషేధించడం, సెకండరీ పాఠశాలలను బాలికలకు మూసివేయడం వంటి తాలిబన్ నిర్ధారణ చేయలేని నిర్ణయాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని కరడుగట్టిన ఇస్లామిస్ట్ పాలనకు ఈ నిర్ణయం వల్ల తగిన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ హెచ్చరించారు. గత సంవత్సరం వారు అధికారాన్ని చేజిక్కించుకున్నప్పుడు మృదువైన పాలనను వాగ్దానం చేసినా తాలిబన్లు అంతర్జాతీయ ఆగ్రహాన్ని విస్మరించి మహిళల జీవితంలోని అన్ని అంశాలపై ఆంక్షలను పెంచారు. తదుపరి ప్రకటన వచ్చేవరకు ఆడపిల్లల విద్యను నిలిపివేస్తూ పేర్కొన్న ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు లేఖలో పేర్కొన్నారు. ఉన్నత విద్యాశాఖ మంత్రి నేడా మహ్మద్ నదీమ్ సంతకంతో ఈ లేఖ విడుదలైంది. ఈ నిర్ణయాన్ని వాషింగ్టన్ తీవ్ర పద జాలంతో వ్యతిరేకించింది. అఫ్ఘనిస్థాన్‌లో ప్రతి ఒక్కరి హక్కులు పరిరక్షించే వరకు తాలిబన్ పాలకులకు అంతర్జాతీయ సమాజంలో చట్టబద్ధమైన సభ్యుడిగా ఉండాలని ఆశించలేమని అమెరికా ప్రకటించింది. ఈ నిర్ణయ ఫలితం తాలిబన్లకు త్వరలోనే వస్తుందని బ్లింకెన్ అన్నారు. విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షకు దేశవ్యాప్తంగా విద్యార్థినులు హాజరైన మూడు నెలలకే ఈ ఉత్తర్వులు వచ్చాయి. విద్య అనేది అందరికీ ఉండాల్సిన హక్కని, విద్యతోనే అభివృద్ధి తలుపులు తెరుచుకుంటాయని, మహిళల విద్యను నిరాకరించడమంటే ఒక తలుపును మూసివేయడమేనని అమెరికా వ్యాఖ్యానించింది. విద్యార్థుల కెరీర్‌కు ఈ ఉత్తర్వులు ఒక శాపంగా మారనున్నాయి.

### శివరాత్రి కోసం పాక్‌కు 89 మంది హిందువులు

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌గల కటాస్ రాజ్ ఆలయంలో మహా శివరాత్రి జరుపుకోవడానికి భారతదేశం నుంచి దాదాపు 89 మంది హిందూ యాత్రికులు మంగళవారం లాహోర్ చేరుకున్నారు. మంగళవారం 89 మంది హిందూ యాత్రికులు భారతదేశం నుంచి వాఘా సరిహద్దు మీదుగా ఇక్కడికి వచ్చారు. హిందూ యాత్రికులు లాహోర్‌లో ఒక రోజు ఉంటారు. అక్కడ ప్రధాన ఘట్టమైన 'మహా శివరాత్రి' నిర్వహించనున్నారు.

### వ్యూహాత్మకంగా వాడుకునే రోజులు ముగిశాయి

అఫ్ఘనిస్థాన్‌ను వ్యూహాత్మకంగా ఇతరులు వాడుకునే రోజులు ముగిశాయని భారత్ వ్యాఖ్యానించింది. ఇటువంటి వక్ర విధానాలు ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు కష్టాలు, కల్లోలం మిగిల్చాయని భద్రతామండలిలో భారత్ పేర్కొంది. విదేశాంగ మంత్రిత్వ శాఖలోని సెక్రటరీ (పశ్చిమ), సంజయ్ వర్మ మంగళవారం ఆఫ్ఘనిస్థాన్‌పై ఐక్య రాజ్యసమితి భద్రతా మండలిలో ప్రసంగించారు. ఆఫ్ఘన్‌లో శాంతికి సమిష్టిగా కృషిచేయాల్సిన ఆవశ్యకాలన్నారు.



యోగా గురు రామ్‌దేవ్ పతంజలి ఉత్పత్తులను తయారుచేసే దివ్య ఫార్మసీని నేపాల్ బ్లాక్ లిస్టులో ఉంచింది. దివ్యతో పాటు మరో 15 భారతీయ ఫార్మాస్యూటికల్ కంపెనీలు కూడా ఈ లిస్టులో ఉన్నాయి. డబ్ల్యూహెచ్ఓ ఔషధాల తయారీ ప్రమాణాలు పాటించడంలో విఫలమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

పన్నాగం

### చైనా చర్యలపై అమెరికా చట్ట సభలో చర్చ

భారత్‌పై చైనా కవ్వింపు చర్యలతో భారత్-అమెరికా మధ్య బలమైన బంధాన్ని మరోసారి గుర్తుచేస్తోందని అమెరికా చట్టసభ సభ్యులు అభిప్రాయపడ్డారు. బలమైన భద్రతా భాగస్వామ్యం ఎంత కీలకమైనదో మరోసారి గుర్తుచేసిందని ఇండియా కాకస్ కో-ఛైర్స్ తెలిపారు.



డేంజర్ బెల్స్

### ముగిసిన 'ముట్టడి' సంక్షోభం: 33 మంది హతం

పాకిస్థాన్ సైన్యం ప్రత్యేక దళాలు ఖైబర్-పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఉగ్రవాద నిరోధక కేంద్రంపై దాడి చేసి మొత్తం 33 మంది ఉగ్రవాదులను హతమార్చాయి. దేశాన్ని రెండు రోజుల పాటు కుదిపేసిన బందీ సంక్షోభానికి ముగింపు పలికారు. ప్రభుత్వం, నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదుల మధ్య చర్చలు విఫలమైన తరువాత ప్రారంభించిన రెస్క్యూ ఆపరేషన్‌లో ప్రత్యేక దళాలకు చెందిన ఇద్దరు కమాండోలు కూడా మరణించారు.

# చిత్రం

"ప్రతిఒక్కరికీ ఒక్కటే చెబుతున్నా. ఎవరినీ నమ్మకండి. ఎవరూ మనకు సాయం చేయరు. కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోరు. వీలైతే వాడుకుని వదిలేస్తారు. మోసం చేస్తారు. తర్వాత మనల్ని పక్కన పడేస్తారు."

– బండ్ల గణేశ్, నిర్మాత, నటుడు





12

త్రివిక్రమ్-మహేష్ సినిమాపై భారీ అంచనాలున్నాయి. దాదాపు 12ఏళ్ళ తర్వాత వీళ్ళ కాంబోలో మూడో చిత్రం తెరకెక్కుతుంది.



## నా ఫాలోవర్స్ అంతా ఆ సినిమా చూస్తే బంపర్ హిట్ అయ్యేది

జాన్వీకపూర్ సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ భామకు 21 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. సోషల్ మీడియా కేవలం వ్యక్తిగత ధరిష్మాకు, బ్రాండ్ ప్రమోషన్‌కు మాత్రమే పని చేస్తుందని, సినిమా విజయాన్ని నిర్ణయించదని చెప్పింది జాన్వీకపూర్. తన తాజాచిత్రం 'మిలీ' కి ఆశించినంతగా వసూళ్లు రాలేదని. ఇన్‌స్టాగ్రామ్‌లో తనను ఫాలో అవుతున్న 21 మిలియన్ల అభిమానులు ఆ సినిమా చూసినట్లయితే బంపర్‌హిట్‌గా నిలిచేదని చమత్కరించింది. ఆ సమావేశంలో మాట్లాడుతూ 'సోషల్ మీడియా ఫాలోయింగ్‌ను ప్రామాణికంగా తీసుకోలేం. కొన్ని క్రియేటివ్ ఐడియాలను షేర్ చేసుకోవడానికి, అభిమానులతో నిత్యం టచ్‌లో ఉండటానికి సోషల్‌మీడియా ఉపయోగపడుతుంది." అని పేర్కొంది.



## రాంచరణ్ ఇంట ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ వేడుకల్లో భాగంగా తన కుటుంబ సభ్యులందరికీ మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ – ఉపాసన స్పెషల్ పార్టీ ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని చరణ్ నివాసంలో జరిగిన ఈ వేడుకల్లో మెగా, అల్లు ఫ్యామిలీ మెంబర్స్ పాల్గొన్నారు. అందరూ ఒకచోట చేరి ముందస్తు క్రిస్మస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ చిత్రాలను ఉపాసన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. మెగా-అల్లు ఫ్యామిలీని ఒకే ఫ్రేమ్‌లోచూసిన అభిమానులు తెగ మురిసిపోతున్నారు. ఈ పిక్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ టెస్ట్ మ్యాచ్ 22న జరగనుంది.



## ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక లైక్‌లు సాధించిన ఫొటో గ్యాలరీ

ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్ ఫొటోలను ఓ గ్యాలరీగా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్టు చేశాడు కెప్టెన్ మెస్సి. ఆ పోస్టు ఇప్పుడు ఇన్‌స్టా రికార్డులు తిరగరాస్తోంది. కప్ గెలిచిన తర్వాత ఎంజాయ్ చేస్తున్న అర్జెంటీనా టీమ్ ఫొటోలు ఆ గ్యాలరీలో ఉన్నాయి. ఆ గ్యాలరీకి ఇప్పటికే 6.8 కోట్ల లైక్‌లు వచ్చేశాయి. గతంలో ఇన్‌స్టాలో అత్యధిక లైక్‌లు వచ్చిన పోస్టు బ్రౌన్ ఎగ్. 2019లో ఆ పోస్టు చేశారు. ఆ ఎగ్ పోస్టుకు సుమారు 5.7 కోట్ల లైక్‌లు వచ్చాయి. వరల్డ్‌కప్ గెలిచిన అర్జెంటీనాకు స్వదేశంలో గ్రాండ్ వెల్కమ్ దక్కింది.

### నేటి మ్యాచ్‌లు

ఇండియాx బంగ్లాదేశ్
(ఉ.9.00 నుంచి)

# బంగ్లాతో రెండో టెస్ట్‌కు రెడీ క్లీన్ స్వీప్‌పై భారత్ గురి




బంగ్లాదేశ్, భారత్ మధ్య రెండో టెస్టు ఢాకా వేదికగా గురువారం ప్రారంభం కానుంది. చిట్టగాంగ్‌లో జరిగిన తొలి టెస్టులో 188 పరుగుల తేడాతో గెలిచిన భారత్ రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సంపాదించింది. నేటి నుంచి ప్రారంభం అయ్యే రెండో టెస్టులోనూ గెలిచి బంగ్లాదేశ్‌ను వైట్‌వాష్ చేసి, వన్డే సిరీస్ ప్రతీకారాన్ని తీర్చుకోవాలని టీమిండియా భావిస్తోంది. బంగ్లాదేశ్‌పై తొలి టెస్టులో విజయం సాధించిన భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరే అవకాశాలను మెరుగుపర్చుకుంది. కానీ ఫైనల్ చేరాలంటే రెండో టెస్టులో బంగ్లాను ఓడించడంతోపాటు ఆస్ట్రేలియాను సైతం 3-0 తేడాతో ఓడించాలి. కాగా రోహిత్‌శర్మ రెండో టెస్టుకు సైతం అతడు దూరం అవుతున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. దీంతో కేఎల్ రాహుల్ నాయకత్వంలోనే టీమిండియా బరిలోకి దిగనుంది. ఇదిలాఉంటే రవిచంద్రన్ అశ్విన్, స్టార్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా అరుదైన మైలురాళ్లను అందుకొనేందుకు సిద్ధమయ్యారు. అశ్విన్ 87 టెస్టుల్లో 2,989 పరుగుల వద్ద ఉన్నాడు. మరో 11 పరుగులు చేస్తే 3వేల మార్క్‌ను అందుకొన్న బ్యాటర్‌గా అవతరిస్తాడు. కేవలం 16 పరుగులు చేస్తే టెస్టు కెరీర్‌లో 8వేల పరుగులు చేసిన ఎనిమిదో భారత బ్యాటర్ అవుతాడు. గతంలో సచిన్, రాహుల్ ద్రవిడ్, సునిల్ గావస్కర్, వీవీఎస్ లక్ష్మణ్, వీరేందర్ సెహ్వాగ్, విరాట్ కోహ్లీ, సౌరభ్ గంగూలీ మాత్రమే ఈ మార్క్‌ను దాటారు.

చైతన్యరథం



శాంతి భద్రతలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా గవర్నర్ పట్టించుకోలేదు. రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలు గుర్తించి ఈసారైనా స్పందిస్తారని ఆశిస్తున్నాం. అన్నీ పరిశీలించి తగుచర్యలు తీసుకుంటానని గవర్నర్ హామీ ఇచ్చారు.

- నక్కా ఆనందబాబు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు

40 వసంతాల తెలుగుదేశం

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు సమకూరి ప్రశాంత వాతావరణం నెలకొనలని వారంతా ప్రార్థనలు చేశారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, వర్ల రామయ్య, శాసన మండలి సభ్యులు, పి.అశోక్‌బాబు, మాజీమంత్రి పీతల సుజత, క్రిష్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మాజి చైర్మన్ మద్దిరాల మ్యాని, టిడిపి క్రిష్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ స్వామిదాస్‌తో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేశారు. టిడిపి అధినేత ఎన్ చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్ లోకేష్‌లు, వారికి శుభాకాంక్షలు తెలిపారు. పలు కార్యక్రమంలో పాస్టర్లు వారికి ఆశీస్సులు అందజేశారు.





## రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతోంది: బడేటి చంటి

రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతోందని, అన్ని వర్గాల ఉసురు పోసుకున్న వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలుస్తారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని ఏలూరు 38వ డివిజన్ డాక్టర్ శివరామారావు రోడ్డు నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా బడేటి చంటి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 14 అంశాల్లో వారి అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వం దృష్టికి వాటిని తీసుకువెళ్ళ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన మూడున్నరేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, అరాచకాలు, అవినీతి పాలన సాగుతోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి తన ఖజానా నింపుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. తాజాగా వైసిపి ప్రభుత్వ దృష్టి ఖాళీ స్థలాలపై పడిందని, సాకులు చూపి వాటిని కాజేయాలని కుట్ర పన్నుతున్నారని బడేటి చంటి ధ్వజమెత్తారు. పన్ను కట్టలేదని, అసెస్మెంట్ కాలేదని చెప్పి ఖాళీ స్థల యజమానులను భయపెట్టి వాటిని కబ్జా చేయాలని చూస్తున్నారని, ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకపోతే ప్రజాగ్రహానికి గురి కావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## సంక్షిప్తం

### అప్రమత్తం

కరోణా నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. పలు దేశాలలో కోవిడ్ కేసులు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మాస్క్ ధరించాలని కోరింది.

### ఉద్రిక్తత

పల్నాడు జిల్లా నర్సరావుపేటలో ఉద్రిక్తత నెలకొంది. హత్యకు గురైన టిడిపి నేత ఇబ్రహీం మృతదేహంతో గడియారం స్థంభం వద్ద ధర్నా నిర్వహించారు. అరవింద బాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

### ఫిర్యాదు

దళిత, గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ను కలిశారు. దళిత, గిరిజనలకు సంబంధించిన 27 పథకాలను ప్రభుత్వం రద్దు చేసిందని వారంతా ఫిర్యాదు చేశారు.

## నిరాకరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆఫీస్ ముందు బుధవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మంత్రి అంబటీ రాంబాబు బాధితులను తక్షణమే ఆదుకోవాలని ఆయనను బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. కార్యక్రమలో టిడిపి బిసి విభాగానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



LISTEN

మంత్రి అంబటీ రాంబాబును బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మహిళా కమీషన్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న టిడిపి బిసి సంఘ నాయకులు

ఫిర్యాదు

## మాచర్ల ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి



తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ను కలిసి మాచర్ల ఘటనపై ఫిర్యాదు చేసింది. అందుకు సంబంధించి ఫోటోలు వీడియోలు గవర్నర్‌కు అందజేశారు. గవర్నర్‌ని కలిసిన వారులో పార్టీ నాయకులు జివి ఆంజనేయులు, నక్కా ఆనందబాబు, వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, బోండా ఉమామహేశ్వరరావు, గద్దే రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

పర్యటన

## పీలేరులో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పర్యటన

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా పీలేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పర్యటించారు. కార్యక్రమంలో వి. శ్రీకాంత్ రెడ్డి, కోటపల్లి బాబురెడ్డి, రామమూర్తి, మల్లెల రెడ్డి, అమరనాథ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, వసంతల రాజా, లక్ష్మీకాంతం, రమాదేవి, అనురాధ, జాఫర్, చాన్ బాషా, రహంతుల్లా, రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/



# తెలంగాణలో 'చంద్ర' గర్జన

తెలుగుదేశం పార్టీ తెలంగాణ గడ్డపై గర్జించింది. దీర్ఘకాలం తర్వాత తన సత్తా చాటింది. పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నుదన్నుగా వున్న తెలంగాణ ప్రాంతంలో మరోసారి పూర్వవైభవం దిశగా దూసుకుపోతోంది. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు రోడ్డుమార్గాన చంద్రబాబు పర్యటించారు. మార్గమధ్యంలో పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలు చేశారు.

## రహదారులన్నీ పసుపు మయం

హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు విరామం లేకుండా సాగిన చంద్రబాబు పర్యటనలో జనప్రవాహం పోటెత్తింది. రహదారులన్నీ పసుపుమయం అయ్యాయి. అడుగడుగునా జనం నీరాజనం పట్టారు. మహిళలు మంగళ హారతులతో, యువకులు కేరింతలతో స్వాగతం పలికారు. దారిపొడవునా చంద్రబాబుపై పూలవర్షం కురిపించారు.















# చంద్రబాబుకు జనం జేజేలు

చంద్రబాబు ఖమ్మం చేరుకోవటానికి నిర్ణీత సమయం కంటే దాదాపు నాలుగుగంటల పాటు ఆలస్యం అయింది. చంద్రబాబు రాక సందర్భంగా ఖమ్మం నగరమంతా పసుపుమయం అయింది. తెలుగుదేశం పార్టీ అధికారం లో వున్నప్పటికంటే అత్యంత భారీగా ప్రజాస్పందన లభించటం విశేషం.













# తెలంగాణకు ఎన్టీఆర్‌తోనే స్వాతంత్ర్యం

## చంద్రబాబు

పటేల్. పట్వారీ వ్యవస్థ రద్దు ద్వారా తెలంగాణకు ఎన్టీఆర్ అసలైన స్వాతంత్ర్యం తీసుకువచ్చారని చంద్రబాబు వెల్లడించారు. "ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడారు. నేను ఆత్మవిశ్వాసాన్ని నింపాను. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపితే ప్రపంచాన్నే జయిస్తారని తెలుగుదేశం నిరూపించింది" అని చంద్రబాబు చెప్పారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ లు కల్పించటం తో పాటు కాసాని. దేవేందర్ గౌడ్, యనమల వంటివారి అవకాశాలు కల్పించినట్టు వివరించారు. తాను వయసులో పెద్దవాడిని అయినా యువకుడిలా ఆలోచిస్తానన్నారు. తాను ఎన్నికలు, ఓట్ల కోసం ఎన్నడూ పనిచేయలేదు అని చెప్పారు. బాలకృష్ణ అన్ స్టాపబుల్ షో లో అన్ని విషయాలు, యువతకు వివరించాలని మనసు విప్పి మాట్లాడినట్టు చంద్రబాబు వివరించారు. తెలుగుదేశం పార్టీలో నాయకులను ప్రజలే తయారు చేస్తారని చంద్రబాబు వెల్లడించారు. తెలంగాణ లో టిడిపి తరపున గెలుపొందిన నాయకులంతా వేర్వేరు కారణాల వల్ల ఇతర పార్టీలలో చేరిపోయారన్నారు. పార్టీ తరపున ఎంపి. ఎమ్మెల్యే. ఎమ్మెల్సీ లు ఎవరూ లేకపోయినా భారీగా ప్రజలు తరలిరావడం టిడిపిని అభిమానించే ప్రజల శక్తికి నిదర్శన మన్నారు. తెలంగాణ లో క్రియాశీలంగా లేని నాయకులందరూ తిరిగి చురుగ్గా పాల్గొనాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రతి గ్రామంలోనూ ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయాల్సిన అవసర ముందన్నారు. ఎన్టీఆర్ విగ్రహం ముందు సంకల్పం చెప్పుకొని పని ప్రారంభిస్తే అది నెరవేర్చే శక్తిని ఆయన ప్రసాదిస్తారు అని చంద్రబాబు వెల్లడించారు.

**టిడిపి వైపు బిసిల చూపు!**

తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా చంద్రబాబు పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా టిడిపి ఆవిర్భావం నాడు ఉన్నంత స్థాయిలో బిసి వర్గాలు తిరిగి పార్టీ పట్ల ఆకర్షితులు అవుతున్న సూచనలు కనిపించాయి. బిసి వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ కు పార్టీ రాష్ట్ర పగ్గాలు అప్పగించటం మంచి ఫలితాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు.







